టాస్క్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, డిసెంబర్ 20 : టాస్క్ ద్వారా ఈ నెల చివరిలో జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులను ప్రారంభించనున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ దివాకర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువత ఉద్యోగ ఆంగ్లంలో మాట్లాడటం, ఇంటర్వ్యూలు ఎదుర్కొవడం, ఆత్మ విశ్వాసం, వ్యక్తిగత సామర్థ్యం పెంచేందుకు టాస్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ, పీజీ, డిప్లామా, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ వంటి కోర్సులు చదివిన 18 నుంచి 35 ఏండ్ల అభ్యర్థులు ఈ నెల 23న జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8886220324, 9440348961 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రవీందర్ ఆమరణ నిరాహార దీక్ష భగ్నం

కృష్ణకాలనీ, డిసెంబర్ 20 : రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఉచితంగా విద్య, వైద్యం, భూమి, ఉపాధి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ మూడు రోజులుగా చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. శుక్రవారం మూడో రోజు దీక్ష యథావిధిగా కొనసాగుతుండగా పోలీసులు సాయంత్రం దీక్ష ప్రాంగణానికి చేరుకొని పార్టీ నాయకులను అదుపులోకి తీసుకొని రవీందర్‌ను జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. రవీందర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు షుగర్, బీపీ లెవెల్స్ పూర్తిగా పడిపోయాయని, మరో 24 గంటలు దీక్షలో ఉంటే ప్రాణానికి ముప్పు వాటిల్లేదని వైద్యులు తెలిపారని, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ తెలిపారు. రవీందర్ వెంట డీఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, చిట్యాల మండల నాయకులు పుల్ల అశోక్, కాటారం మండల అధ్యక్షుడు శ్యామ్, గణపురం మండల కన్వీనర్ స్వామి నాథన్, మొగుళ్లపల్లి మండల నాయకుడు దూడపాక శ్రీకృష్ణ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 20 : జిల్లా కేంద్రంలోని గణేశ్‌చౌక్ నుంచి అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం రాత్రి భూపాలపల్లి ఎస్సై శ్రీలత, సిబ్బంది పట్టుకున్నట్లు సీఐ నరేశ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి మండలం పెద్దపూర్ గ్రామానికి చెందిన మూల రమేశ్, పల్లె గణేశ్ టాటా మినీ వ్యాన్‌లో సుమారు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం మహారాష్ట్రకు తరలిస్తున్నారనే సమాచారంతో ఎస్సై శ్రీలత సిబ్బందితో కలిసి జిల్లా కేంద్రంలోని గణేష్ చౌక్ వద్ద వాహనాన్ని తనిఖీ చేశారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన రాజు సూచన మేరకు సేకరించిన రేషన్ బియ్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు మూల రమేశ్, పల్లె గణేశ్ తెలుపగా కేసు నమోదు చేసి వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

సదానందం (ఫైల్)

మొగుళ్లపల్లి, డిసెంబర్ 20 : అనారోగ్యంతో బాధపడుతూ ఓ వ్యక్తి మనస్తాపంతో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. గుండ్లకత్తి గ్రామానికి చెందిన లింగబత్తుల సదానందం (48) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆరు నెలలుగా చికిత్స పొందుతున్నాడు. వ్యాధి నయం కాకపోవడంతో పాటు ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో మనస్తాపం చెంది గురువారం రాత్రి ఇంటి ముందున్న జామ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య కమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

ఇండ్ల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని వినతి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న మహేశ్

ములుగురూరల్, డిసెంబర్ 20 : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించేలా చొరవ చూపాలని కోరుతూ అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కోగిల మహేశ్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చాలా మంది పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం సంవత్సరం నుంచి ఎదురుచూస్తున్నారన్నారు. వర్షాలం చాలా ప్రాంతాల్లో నీట మునిగి ఇండ్లను కోల్పోయారని, అలాంటి వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రాజకీయాలకు తావు లేకుండా, పైరవీలు లేకుండా ఎంపిక జరిగేలా చూడాలని కోరారు. ఆయన వెంట నాయకులు అన్న తిరుపతి, గన్నెర్ల సందీప్ ఉన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DOCUMENT MISSING
I MOHAMMAD RAJIYA @ RAJIYA, W/o. LATE: RAJAK.R/o. H.No. 5-02, THORRUR VILLAGE, PALAKURTHY MANDAL, JANGAON DIST. My Original Registered Open plot 95.05 Sq.yds Doc.No. . 1206/2010, Dt: 22-05-2010 SRO KODAKANDLA is Missing While i was travelling from Palakurthy to Thorrur I am unable to trace. So can found it Please Call 8886846370.

LOSS OF PASSPORT
I, VANGALA RAMYA PRATYUSHA D/o. VENKATA NARENDRA KUMAR VANGALA , H.No. 2-7-439, Excise colony, Hanmakonda, Hanamakonda dist. I Lost my passport, vide passport No. R3122529, issued on 4-10-2017, valid upto 3-10-2027, at my above house, and not tracedout till today. If anyone see my Passport pl inform
Cell : 9908363452.

PLOTS FOR SALE
★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్ఆర్ఎస్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

PLOTS FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అధికారులు సమన్వయంతో పని చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

మహదేవపూర్ : విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 20 : న్యూట్రిషన్ సమస్య పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయంలో ఆయన అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పిల్లలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిస్థితులు, పోషకాహార లోపాలు, వాటి పరిష్కారాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక ఆహారం పంపిణీ, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆరోగ్య బృందాల ద్వారా హెల్త్ క్యాంపులు నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నులిపురుగుల వల్ల చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు వస్తుంటాయని, వైద్యుల సలహాలు, సూచనలతో డీ వార్మింగ్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. టస్సార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మార్కెటింగ్ పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పట్టు కాయలు ఎండబెట్టేందుకు కావాల్సిన ఫ్లాట్ ఫారాల నిర్మాణానికి కావాల్సిన పాలనా పరమైన అనుమతులకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక మహిళా బృందాలకు పట్టు దారం తీయడంలో అవసరమైన మెళకువలకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సెరికల్చర్ జాయింట్ డైరెక్టర్ అనసూయ, హార్టికల్చర్ అధికారి సునీల్, సూపరింటెండెంట్ రాజు, సంక్షేమ అధికారి చిన్నయ్య, డీఎంహెచ్‌వో మధుసూదన్, ఎంఈవో రాజేందర్, డీఏవో విజయభాస్కర్, డీఆర్డీవో నరేశ్, సీపీవో బాబూరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, ఆర్డీవో మంగీలాల్, పోషణ అభియాన్ జిల్లా కో- ఆర్డినేటర్ యోచన పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

మహదేవపూర్ : విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ వార్డెన్లను ఆదేశించారు. శుక్రవారం మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి పరిసరాలు, వంట, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతులు, సౌకర్యాలు, విద్యా బోధనపై ఆరా తీశారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, ఎంఈవో ప్రకాశ్‌బాబు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గోవింద్‌నాయక్

కాంగ్రెస్‌ది కక్షసాధింపు చర్య

- ప్రజల దృష్టిని మరల్చేందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు
- గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్

ములుగు, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పునుకుంటుందని, ప్రజల దృష్టిని మరల్చేందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నడిపే చేతగాని సీఎం రేవంత్‌రెడ్డి కావాలని బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారన్నారు. దీనిని బీఆర్ఎస్ ములుగు జిల్లా తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆరు గ్యారెంటీలపై బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పలేక అక్రమ కేసులకు తెరలేపారన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందందని, దీనిలో భాగంగాను కారు రేసింగ్ నిర్వహించినట్లు చెప్పారు. దానికి ప్రభుత్వం నుంచి రూ.55కోట్లు ఖర్చు అయితే కాంగ్రెస్ నాయకులు రూ.100 కోట్లు దుర్వినియోగం అయ్యాయని కేసు నమోదు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేయకుంటే ములుగు జిల్లా పార్టీ ద్వారా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు భూక్యా జంపన్న, రాసమల్ల సురేందర్, మోరె రాజన్న, గడ్డమీది భాస్కర్, సానికొమ్ము ఆదిరెడ్డి, గొర్రె సమ్మయ్య, గరిగె రఘు, మాసిపెద్ది దేవేందర్, చోటే మియా, మొర్రి రాజు, చింతం రాజు, గజ్జి నగేశ్, అన్న తిరుపతి, వీరగంటి మహేందర్, రాందాస్, సాంబయ్య పాల్గొన్నారు.

టీఎన్‌జీవో కార్యాలయం ప్రారంభం

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ దివాకర

ములుగురూరల్, డిసెంబర్ 20 : ములుగు జిల్లా టీఎన్‌జీవో యూనియన్ కార్యాలయాన్ని శుక్రవారం కలెక్టర్ టీఎస్ దివాకర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలులో ఉద్యోగులు ముందంజలో ఉండి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడు అండగా ఉంటానని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు పోలు రాజు మాట్లాడుతూ ఉద్యోగుల అభ్యర్థన మేరకు జిల్లా పరిషత్ కార్యాలయం పక్కనే ఉన్న ఎంపీపీ గెస్ట్‌హౌస్‌ను టీఎన్‌జీవో కార్యాలయంగా ఉపయోగించుకునేందుకు భవనాన్ని కేటాయించి ప్రారంభానికి వచ్చినందుకు కలెక్టర్‌కు ఉద్యోగుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కలెక్టర్ సంపత్‌రావు, టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, రాష్ట్ర కార్యదర్శి ఎండీ రఫీసర్కార్, జిల్లా కోశాధికారి లాల్‌నాయక్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, జాయింట్ సెక్రటరీలు శ్రీధర్, రాంగోపాల్, సునీత, శ్రీవాణి, సరిత, జైసింత, ప్రదీప్, అనిల్, ప్రశాంత్, ఉదయ్, భూపాల్‌రెడ్డి, రాజు, భాస్కర్, అనిల్, రమాదేవి, రవీందర్, యశ్వంత్, నాగార్జున, రఘుప్రసాద్, యుగేందర్‌రెడ్డి, శ్రావ్య, ఉదయ్‌కుమార్, రెడ్డి ప్రశాంత్ పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో ఏటీడీవో కార్యాలయం ఏర్పాటు

మహదేవపూర్, డిసెంబర్ 20 : ఐటీడీఏ ఏటూనాగారం కార్యాలయంలోని మహదేవపూర్ ఏటీడీవో కార్యాలయాన్ని మండలకేంద్రానికి తరలించనున్నట్లు ఐటీడీఏ నిర్ణయించింది. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహదేవపూర్‌లో తిరిగి కార్యాలయాలు ప్రారంభించనున్నట్లు తెలిసింది. వీటిలో ఏటీడీవో కార్యాలయం, జీసీసీ మేనేజర్ భూపాలపల్లి, భూపాలపల్లి ప్రాంతంలో అభివృద్ధి పనులను సమీక్షించడానికి డీఈఈ, ఏఈఈ , టీడబ్ల్యూ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. కార్యాలయాల నిర్వహణకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లను అధికారులు గురువారం పరిశీలించారు. గిరిజనులు తమ సమస్యలను విన్నవించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేయనున్నారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు మద్దతు

వెంకటాపూర్, డిసెంబర్ 20 : మండలంలోని నర్సాపూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్షాలో పని చేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగ, ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. న్యాయమైన వారి డిమాండ్ల సాధన కోసం ఎస్టీయూ జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల అరెస్టు

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 20 : సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలు దేరిన ఆటో డ్రైవర్లను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు తాటిశెట్టి రాజన్న మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని, వెంటనే ఫ్రీ బస్సు సర్వీసును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను విన్నవించేందుకు వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేయడం సరికాదన్నారు.

బహుళ అంతస్తులు నిర్మించిన వారిపై కేసు నమోదు చేయాలి

వాజేడు, డిసెంబర్ 20 : ఏజెన్సీలో 1/59,1/70 చట్టాలకు విరుద్ధంగా నిర్మించిన, నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలను అరికట్టి, వారిపై ఎల్‌టీఆర్ కేసులు నమోదు చేయాలని తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు ఎట్టి రాజబాబు డిమాండ్ చేశారు. మండలంలోని ఘణపురం గ్రామంలో శుక్రవారం తుడుందెబ్బ అత్యవసర సమావేశం మండల అధ్యక్షుడు సోడె సారబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజబాబు మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పెసా చట్టం ప్రకారంగా పెసా గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.

అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి

పలు పార్టీలు, ప్రజా సంఘాల డిమాండ్

ములుగురూరల్/ ఏటూరునాగారం/ కాటారం/ మంగపేట/ వెంకటాపురం (నూగూరు)/ వాజేడు/ కృష్ణకాలనీ, డిసెంబర్ 20 : అంబేద్కర్‌పై అనుచిత వ్యాక్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏటూరునాగారంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో సీపీఎం ములుగు మండల కార్యదర్శి ఎండీ గఫూర్‌పాషా, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు బాపు, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు పోశయ్య మాట్లాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంట్, రాజ్యసభ సమావేశంలో అమిత్‌షా మూఢనమ్మకాల అంశాలను జత చేస్తూ హేళనగా చులకనగా మాట్లాడారన్నారు. ఆ మాటలను వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి హోం శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా అనేక మంది బీజేపీ ఎమ్మెల్యేలు రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకిక తత్వానికి, సామ్యవాదానికి వ్యతిరేకంగా అనేక వ్యాఖ్యలు చేశారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతతత్వ విధానాల వల్లనే ఆ పార్టీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు కనీసం ఇంగిత పరిజ్ఞానం లేకుండా పోయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి అమిత్‌షాను పదవి నుంచి తొలగించాలని అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు ఎండీ సద్దాంహుస్సేన్, జన్ను దేవేందర్, దబ్బకట్ల శోభన్, కోడపాక చంటి, లక్ష్మణ్, రాకేశ్, సాయిచరణ్, అశోక్, వీరస్వామి ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సురేశ్, చరణ్, రాజశేఖర్, కిశోర్, వెంకటేశ్, రాంబాబు, సంతోష్, రాజేశ్, విజయ్, నాగేశ్, అజయ్, కార్తీక్, గ్రంథాలయ సంస్థ ములుగు జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్‌ఖాన్, సీపీఎం మంగపేట మండల కార్యదర్శి జాగటి చిన్న, అంబేద్కర్ సంఘ నాయకులు హరికృష్ణ, వెంకటేశ్వర్లు, భూపాలపల్లి డీఎస్‌పీ, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ నాయకులు చిట్యాల శ్రీనివాస్, శీలాపాక నాగరాజ్, కుర్రి స్వామినాథన్, కొరాల్ల శ్యామ్, గుండ్ల ఓంకార్, పంగ మహేశ్, మంతెన రవీందర్, నందు, సందీప్, రఘుపతి, దూడపాక చిరంజీవి, కుమ్మరి రాజ్‌కుమార్, గుర్రం దేవేందర్, శ్రీధర్, భాస్కర్, స్వామి, నరేశ్, రాజయ్య, ఐద్వా నాయకులు జెజ్జరి దమోదర్‌రావు, బచ్చల సౌమ్య, కృష్ణబాబు, రమాదేవి పాల్గొన్నారు.

ములుగు రూరల్ : అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

ములుగురూరల్, డిసెంబర్ 20 : ములుగు జిల్లా కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడారు. సహచర ఎంపీలపై దాడి చేయడం రాక్షసత్వానికి నిదర్శనమని, శాంతి భంగం కలిగించే పనులు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, అధికార ప్రతినిధి సూర్యదేవర విశ్వనాథ్, మండల అధ్యక్షుడు గాదం కుమార్ పాల్గొన్నారు.

ముగ్గులు వేసి సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

ములుగురూరల్, డిసెంబర్ 20 : కలెక్టరేట్ సమీపంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపడుతున్న నిరవధిక సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరింది. ఈ మేరకు మహిళా ఉద్యోగులు ముగ్గులు వేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తమను రెగ్యూలర్ చేయడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో పే స్కేల్ ఇచ్చి రెగ్యూలర్ చేయాలని, లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్‌పాడ్యా, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేశ్, సమన్వయకర్తలు స్వాతి, ప్రవీణ్, విష్ణు, తిరుమల, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, విజయ్, దేవేందర్, సుబ్బారెడ్డి, సారయ్య, దేవి, లలిత, శారద, యశోద పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

ములుగురూరల్, డిసెంబర్ 20 : ములుగు మండలం రాయినిగూడెం పీహెచ్‌సీ, జంగాలపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్‌ను డీఎంహెచ్‌వో గోపాల్‌రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో నిల్వ ఉన్న మందులు, వార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విధి నిర్వహణలో సమయ పాలన పాటించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట వైద్యులు నవ్యరాణి, నాగ అన్వేశ్, శ్రవణ్, సీనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణ, సూపర్‌వైజర్ నిర్మలామేరి, స్టాఫ్‌నర్స్ సత్యకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ సుజాత, ఆరోగ్య కార్యకర్త శ్రీలత, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 20 : సింగరేణి డే సందర్భంగా మంజూర్‌నగర్‌లోని ఇల్లందు క్లబ్ హౌస్‌లో సింగరేణి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి జీఎం సతీమణి రమణీ వెంకటరెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన మహిళలకు 23న అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న సింగరేణి వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి ప్రసాద్, రాజ్యలక్ష్మి, శ్రీనివాస రెడ్డి, తాజ్ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ఒకరికి రెండేళ్ల జైలు

మహాముత్తారం, డిసెంబర్ 20 : హత్యాయత్నం కేసులో మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన మేడిపల్లి నరేశ్‌కు భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్ జడ్జి జయరామిరెడ్డి రెండేళ్ల జైలు, రూ.వెయ్యి జరిమానా విధించారు. 2018లో అదే గ్రామానికి చెందిన కాల్వ రాజేశ్‌పై నిందితుడు హత్యాయత్నానికి పాల్పడగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్‌కుమార్ తెలిపారు. ఈ కేసులో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎండీ రఫీ కేసు బ